https://vijayamdaily.com
విజయం
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
పేజీలు :
అక్షర సమరానికి నాంది..
ఆదివారం / మార్చి 19 / 2023
https://vijayamdaily.com



# జిల్లాలో సక్సెస్ దిశగా 'కంటి వెలుగు'

- 55 కంటి వెలుగు బృందాలు
- 40రోజులు పూర్తి
- 2,89,145 మందికి కంటి స్క్రీనింగ్ పరీక్షలు
- కళ్లజోళ్ల పంపిణిలో జాప్యం ఉన్నట్లు ప్రచారం
- సైట్ ఉన్నవారికి కూడా లేదంటున్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం

2లో..



**ఖమ్మం ప్రతినిధి, మార్చి 18(విజయం న్యూస్):** నివారించదగిన అంధత్వ రహిత తెలంగాణ దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అత్యంత ప్రతిష్టాత్మక పథకం 'కంటి వెలుగు' కార్యక్రమం ఖమ్మం జిల్లాలో విజయవంతంగా ముందుకు సాగుతోంది. ప్రతి గ్రామంలో, పట్టణంలో పేద,మధ్యతరగతి ప్రజలందరికి ఉచితంగా కంటి వైద్యపరీక్షలు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చూయగా, ఈ పథకం అందరు ఊహించినదానికంటే అద్భుతంగా జరుగుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. సుమారు 15లక్షల మందికి కంటి వైద్యపరీక్షలు చేసే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కంటివెలుగు పథకాన్ని ప్రవేశపెట్టగా, ఇప్పటి వరకు 40 రోజులకాలంలో సుమారు 2.50లక్షల మందికి పరీక్షలు చేయగా, 40వేల మందికి కళ్లజోళ్లను పంపిణి చేసినట్లు చెబుతున్నారు. జిల్లాలోని 15,88,382 మంది జనాభాకు కంటి స్క్రీనింగ్, దృష్టి పరీక్ష నిర్వహించడం,



# కేసుల పరిష్కారమే మార్గం

- లోక్ అదాలత్ లను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి
- త్వరితగతిన కేసులను పరిష్కరించుకోవాలి
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి డా. టి. శ్రీనివాసరావు



**ఖమ్మం, మార్చి మార్చి 18 (విజయం న్యూస్):** లోక్ అదాలత్ లను కక్షిదారులు సద్వినియోగం చేసుకోని త్వరితగతిన కేసులను పరిష్కరించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డా. టి. శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఖమ్మం కోర్టు ఆవరణలో డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్యాంక్ లోక్ అదాలత్ ప్రధాన న్యాయమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజీ మార్గమే రాజ మార్గమని కక్షిదారులు లోక్ అదాలత్ లను సద్వినియోగం చేసుకొని తమ కేసులను శాంతియుతంగా పరిష్కరించుకోవాల న్నారు. ప్రతి 3 మాసములకు లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. బ్యాంకులకు సంబంధించి కేసులు ఎక్కువగా పెండింగులో ఉన్నందున, రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు ప్రత్యేకంగా బ్యాంక్ లోక్ అదాలత్‌ను 2లో..



# ప్రత్యేక అభివృద్ధి నిధులకు ప్రతిపాదనలు పంపండి

- సమీక్ష సమావేశంలో కలెక్టర్

**ఖమ్మం, మార్చి 18(విజయం న్యూస్):** ముఖ్యమంత్రి వాగ్దానం, ప్రత్యేక అభివృద్ధి నిధులతో చేపట్టే పనుల ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం ఐడిఓసి లోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో ప్రత్యేక అభివృద్ధి నిధులపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీఎం వాగ్దానం, ప్రత్యేక అభివృద్ధి నిధుల క్రింద జిల్లాకు ప్రభుత్వం నిధులు మంజూరుచేస్తూ ఉత్తర్వులు జారీచేసినట్లు 2లో..

# జిల్లాలో సక్సెస్ దిశగా 'కంటివెలుగు'

మొదటి పేజీ తరువాయి..

కళ్లద్దాలను ఉచితంగా అందించడం, తీవ్రమైన వ్యాధుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతున్నది. కంటి వెలుగు రెండో విడతలో భాగంగా జిల్లాలోని ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు లక్ష్యంగా జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ పర్యవేక్షణలో సూక్ష్మ కార్యాచరణ ప్రణాళిక చేసి, పకడ్బందీ కార్యాచరణ చేపట్టడం జరిగింది. జిల్లాలో పట్టణ ప్రాంతాల్లో 125 డివిజన్/వార్డులు ఉండగా, గ్రామీణ%శీ%గా 589 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. పట్టణ, గ్రామీణ ప్రాంతాలన్నీ 100 రోజుల్లో కవర్ చేయుటకు (55) కంటి వెలుగు బృందాలు ఏర్పాటుచేసి, ఒక్కో బృందంలో ఒక వైద్యాధికారి, ఒక ఆప్టోమెట్రిస్ట్ తోపాటు 6 నుండి 8 మంది సహాయక సిబ్బంది అంటే సూపర్వైజర్, ఏఎన్ఎం, డాటా ఎంట్రీ ఆపరేటర్, ఆశా వర్కర్ లు వుంటారు ప్రతి బృందానికి ఒక వాహనం ఏర్పాటుతో పాటు, జిల్లాలో 2 బఫర్ బృందాలు సిద్ధంగా ఉంచడం జరిగింది. క్వాలిటీ కంట్రోల్ టీమ్ ఏర్పాటుచేసి, కార్యక్రమ అమలు పర్యవేక్షణ చేయడం జరుగుచున్నది. గ్రామ పంచాయతీ భవనాలు, కమ్యూనిటీ హాళ్ళు, రైతు వేదికలు మొదలగు చోట్ల కంటి వెలుగు శిబిరాల ఏర్పాటు చేయడం జరిగింది. శిబిరంలో ఆటో రిఫ్రాక్టో మీటర్, ట్రయల్ లెన్స్ బాక్స్ విత్ ఫ్రేమ్, స్నెల్లెన్ చార్ట్, టార్చిలైటు తదితర అవసరమైన పరికరాలు అందుబాటులో ఉంచి, మౌళిక వసతుల కల్పన చేయడమైనది. కంటి పరీక్షలు చేపట్టి అవసరమైన వారికి రీడింగ్ కళ్లద్దాలు పరీక్ష అయిన వెంటనే అందించడం, ప్రిస్క్రిప్షన్ కళ్లద్దాలు అవసరం వారికి వారం పది రోజుల్లో వారి వారి ఇళ్ల వద్దకే అందేలా పటిష్ట కార్యాచరణ చేపట్టినట్లు, అవసరమైన వారికి ఆపరేషన్లకు చర్యలు తీసుకుంటున్నారు.

శిబిరాల వివరాలు ముందస్తుగా ఆయా డివిజన్/వార్డు/గ్రామ ప్రజలకు టాం టాం ద్వారా, పారిశుద్ధ్య ట్రాక్టర్, ఆటోలలో ఆడియో సందేశం ద్వారా విస్తృత ప్రచారం చేపట్టి తెలియజేయడం జరుగుచున్నది. మునిసిపల్, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఆశా, అంగన్వాడీ టీచర్ల చే ఇంటింటికి వెళ్లి ఆహ్వాన పత్రికలు అందజేయడం, ప్రజలను కంటి వెలుగు శిబిరానికి సమీకరణకు ఏర్పాట్లు చేయడం జరిగుతుంది. జిల్లా ప్రజాపరిషత్, మండల ప్రజాపరిషత్, గ్రామాల్లో సర్వ సభ్య సమావేశాలు నిర్వహించి, ప్రజాప్రతినిధులకు కంటి వెలుగు కార్యక్రమ కార్యాచరణ అందజేసి, కార్యక్రమ విజయవంతానికి భాగస్వామ్యం చేయడం జరిగింది. జిల్లా మంత్రి, ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ చే శిబిరాల ప్రారంభోత్సవంతోపాటు, జిల్లా కలెక్టర్, అధికార యంత్రాంగం ప్రతిరోజూ కంటి వెలుగు శిబిరాల సందర్శన, పథకం నూటికి నూరు శాతం లక్ష్యం మేరకు కంటి పరీక్షలు చేపట్టి, విజయవంతం అయ్యేలా నిరంతర పర్యవేక్షణ చేపట్టడం జరుగుచున్నది.

## 40 రోజులు పూర్తి

కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని జనవరి 18 న ప్రారంభించి, మార్చి 17 (శుక్రవారం) నాటికి 40 రోజులు పూర్తిచేసుకున్నాం. ఇప్పటి వరకు 2 లక్షల 89 వేల 145 మందికి కంటి పరీక్షలు చేపట్టడం జరిగింది. అందులో ఒక లక్షా 38 వేల 263 మంది పురుషులు, ఒక లక్షా 50 వేల 778 మంది స్త్రీలు, 60 మంది ట్రాన్సజెండర్లు వున్నారు. ఇందులో ఒక లక్షా 81 వేల 105 మంది కంటి సమస్యలు లేనివారు ఉండగా, 67 వేల 17 మందికి రీడింగ్ కళ్లద్దాలు పరీక్షలు జరిగిన వెంటనే అందించడం జరిగింది. రీడింగ్ కళ్ళాద్దాలను అందజేసిన వారిలో 40 ఏళ్ల లోపు వయసున్న వారు 9 వేల 928 మంది ఉండగా, 40 ఏళ్ల వయస్సు దాటిన వారు 57 వేల 60 మంది ఉన్నారు. అవసరమైన 41 వేల 23 మందికి ప్రిస్క్రిప్షన్ కళ్లద్దాల కొరకు ఆర్డర్ వేయగా, ఇప్పటి వరకు 17 వేల 80 మందికి వారి వారి ఇండ్ల వద్దకే అందించినట్లు, మిగతా వారికి వచ్చినవి వచ్చినట్లు వెంట వెంటనే వారి వారి ఇండ్ల వద్దకు అందజేయనున్నారు.

సర్వేంద్రియానాం నయనం ప్రధానం అంటారు... ఆ కళ్ళు సరిగా లేకపోతే అన్ని సమస్యలే. మన ఇండ్లలో చాలా మంది పెద్దవాళ్ళు, తమకు కంటి సమస్యలు ఉన్నా, చూపు తగ్గినా... ఆ విషయం బయటకు చెప్పారు. డాక్టర్ దగ్గరికి వెళ్తే డబ్బు ఖర్చు అవుతుందని, రాజీ పడిపోతారు. ప్రజలకు చాలా మేలు చేసే పథకం కంటి వెలుగు పథకం. ప్రభుత్వం ద్వారా ఉచిత కంటి పరీక్షలతో పాటు, అవసరమైన మందులు, కళ్లద్దాలు ఉచితంగా అందజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమం పట్ల ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

# నేడు ఖమ్మంకు ఎంపీ నామ

**ఖమ్మం, మార్చి 18(విజయం న్యూస్) :**



బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఆదివారం ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారని ఎంపీ క్యాంప్ కార్యాలయం శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. ఢిల్లీ నుంచి నేరుగా 'ఖమ్మం చేరుకుంటారు. ఈ సందర్భంగా ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని వివిధ మండలాల్లో జరిగే పలు కార్యక్రమాల్లో ఎంపీ నామ నాగేశ్వరరావు పాల్గొంటారని క్యాంప్ కార్యాలయం తెలిపింది.




# గురువులపై సెటైర్లు వేస్తే దేవుళ్లను అవమానించినట్టే "విద్యార్థుల తల్లిదండ్రులు"

**బోనకల్, మార్చ్ 18 (విజయం న్యూస్)**

బోనకల్ ఉన్నత పాఠశాలలో శనివారం (పిటీఎం) తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. సమావేశం కు 50 మంది విద్యార్థుల తల్లిదండ్రులు హాజరు అయ్యారు సభ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కొనసాగింది. తల్లిదండ్రుల సమావేశంల, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో ఎస్ఎంసి చైర్మన్ సమక్షంలో, ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు విద్యార్థుల ప్రగతి పాఠశాల అభివృద్ధి కొరకు చేయవలసిన కార్యక్రమాలు ముఖ్యంగా 10వ తరగతి విద్యార్థుల కొరకై పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులు ఈవెంట్స్, స్నాక్స్, మొదలైన కార్యక్రమాలను గురించి తల్లిదండ్రులకు ప్రధానోపాధ్యాయులు వివరించారు ఎస్ఎంసి చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు అనేక రకాలైన సౌకర్యాలతో పాటు పదవ తరగతి విద్యార్థులకు అభ్యాసదీపికలు అందించడం జరిగింది కావున ప్రతి ఒక్కరూ మీ పిల్లలను తప్పకుండా ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని సూచించారు తల్లిదండ్రులు మాట్లాడుతూ పాఠశాలలో ప్రతి ఉపాధ్యాయులు విద్యార్థుల కోసం ఎంతో కృషి చేస్తున్నారన్నారు అని భావోద్వేగాలకు గురవుతూ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. రత్నకుమారి, ఎస్ఎంసి చైర్మన్, బి. నాగేశ్వరరావు, కె. శ్రీనివాస్, కె.శారద, రాఘవాచార్యులు, గంటెల ఝాన్సీరాణి, డి.శైలజ, సురేష్, విజయలక్ష్మి, ఆర్.సింగ్, పి.ఈటి పాల్గొన్నారు

# కేసుల పరిష్కారమే మార్గం

మొదటి పేజీ తరువాయి..

నిర్వహిస్తున్నట్లు, ఇందులో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇతర బ్యాంకులకు సంబంధించిన కేసులు పరిష్కరించనున్నట్లు ఆయన అన్నారు. కేసులను రాజీతో ముగించేందుకు ఇలాంటి లోక్ అదాలత్ లు ఉపయోగ పడతాయన్నారు. ఎలాంటి ఫీజు లేకుండా న్యాయ సేవా సంస్థ సహకారంతో కేసులను పూర్తి చేసుకోవచ్చని ఆయన తెలిపారు. కేసులు రాజీ చేసుకోవడం ద్వారా అప్పీలు చేసుకోవడం ఉండదని, కోర్టు చుట్టూ తిరిగితే సమయం, డబ్బు వృధా అవుతుందని, లోక్ అదాలత్ ద్వారా కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ మహమ్మద్ అబ్దుల్ జావేద్ పాషా మాట్లాడుతూ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ప్రత్యేక అనుమతితో




యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు ప్రత్యేక లోకదాలతో నిర్వహించడం అభినందనీయమన్నారు. రుణ గ్రహీతలకు వడ్డీ పూర్తిగా మాఫీ చేయటంతో పాటు అసలు రుణంలో కూడా తగ్గింపు ఇస్తున్న బ్యాంకు అధికారులను ఆయన అభినందించారు. శనివారం బ్యాంక్ లోక్ అదాలత్ లో రూ. 6 లక్షలకు సంబంధించి 130 ప్రి లిటిగేషన్లను పరిష్కరించారు.

## వాల్ పోస్టర్లను అవిష్కరించిన ప్రధాన న్యాయమూర్తి

అంతకుముందు ప్రధాన న్యాయమూర్తి బాల కార్మికుల నిర్మూలన, వరకట్నం రూపుమాపు, భ్రూణ హత్యలు నేరం లపై ప్రజల్లో అవగాహన, చైతన్యం కొరకు విస్తృత ప్రచారానికి రూపొందించిన వాల్ పోస్టర్లను ఆటో ల వెనుక భాగంలో అంటించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఆటో డ్రైవర్లతో పిల్లలను బాగా చదివించాలని, పనులలో పెట్టకూడదని, వరకట్నం నేరమని, ఇతరుల సొమ్మును ఆశించవద్దని, భ్రూణ హత్యలు పాపమని, తీవ్రమైన నేరమని అన్నారు. వీటి నిర్మూలనకు ప్రతిఒక్కరూ తమ వంతు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు ఆర్. దాని రూట్, ఎన్. అమరావతి, ఎన్. శాంతి సోని, పి. మౌనిక, ఆర్. శాంతిలత, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు గొల్లపూడి రామారావు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిజిఎం పార్థసారథి మురళి, బ్యాంకర్లు, న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అభివృద్ధి నిధులకు ప్రతిపాదనలు పంపండి

మొదటి పేజీ తరువాయి..

తెలిపారు. అట్టి నిధులతో చేపట్టే అభివృద్ధి పనుల ప్రతిపాదనలు సమర్పించి మంజూరులు పొందాలన్నారు. మధిర మునిసిపాలిటీ కి రూ. 30 కోట్లు, మేజర్ గ్రామ పంచాయితీలు కల్లూరు, తల్లాడ, పెద్దతండా, ఏదులాపురం, నేలకొండపల్లి లకు రూ. 10 కోట్ల చొప్పున విడుదలైన నిధులతో చేపట్టే అభివృద్ధి పనులపై సమీక్షించారు. ప్రజలకు ఉపయుక్తంగా వుండే పనులు చేపట్టాలన్నారు. సౌకర్యాల మెరుగుదలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన తెలిపారు. ఇట్టి పనులతో ఆయా ప్రాంతాల్లో స్పష్టమైన మార్పు కనపడాలన్నారు. ఓపెన్ జిమ్ తదితర అన్ని సౌకర్యాలతో పార్కుల అభివృద్ధి, ఏబిసి కేంద్రాల ఏర్పాటు, స్వీపింగ్ యంత్రాలు సమకూర్చుకోవడం చేయాలన్నారు. స్థానిక అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, జెడ్పి సిఇఓ వి.వి. అప్పారావు, సిపిఓ శ్రీనివాస్, పీఆర్ ఇఇ లు చంద్రమౌళి, కెవికె. శ్రీనివాస్, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, ఎంపీడీఓ లు, ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రహదారుల పనులు వేగవంతం చేయాలి: కలెక్టర్

జిల్లాలో జాతీయ రహదారి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం ఐడిఓసి లోని కలెక్టర్ ఛాంబర్లో జీఎం, టెక్నికల్, జాతీయ రహదారుల ప్రధాన కార్యాలయం, న్యూఢిల్లీ అజయ్ భర్గోటి తో కలిసి అధికారులతో జాతీయ రహదారుల పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జీఎం తో నాగపూర్– అమరావతి జాతీయ రహదారి ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో అమరిక మార్పు, ఖమ్మం – బోనకల్ రహదారిపై చర్యలకు తెలిపారు. జాతీయ రహదారుల అధికారులు, రోడ్లు భవనాల శాఖ అధికారులు సంయుక్తంగా పరిశీలన చేసి తగు పరిష్కారం చూపాలని జీఎం అన్నారు. రహదారుల విస్తరణకు భూ సేకరణ ప్రక్రియ వేగం చేయాలన్నారు. భూసేకరణకు అవార్డ్ పాస్ ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, శిక్షణ సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, జాతీయ రహదారుల పిడి దుర్గాప్రసాద్, రోడ్లు, భవనాల శాఖ ఇఇ శ్యామప్రసాద్, ఖమ్మం ఆర్డీవో రవీంద్రనాథ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సుబ్లేడు పాఠశాలలో (పిటియం) సమావేశంలో పాల్గొన్న "ఎంఈఓ, విద్యార్థుల తల్లిదండ్రులు"



**తిరుమలాయపాలెం, మార్చి 18 (విజయం న్యూస్)**

తిరుమలాయపాలెం మండలంలోని సుబ్లేడు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు ఈ సమావేశం ముందుగా ఎంఈఓ రామాచారి పాఠశాల రిజిస్టర్లను పరిశీలించి పలు అంశాలపై వివరణ తీసుకుని అనంతరం సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయులు, విద్యార్థుల పట్ల విధులు నిర్వహించుటపై, అలాగే విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు తీసుకోవలసిన జాగ్రత్తలను సమావేశంలో సూచించారు సమావేశం నాలుగు గంటలుగా కొనసాగిందని ఈ సమావేశమునకు ప్రధానోపాధ్యాయులు సామకూరి పార్థసారథి అధ్యక్షత వహించగా ఎస్ఎంసి చైర్మన్ సారథ్యంలో నాలుగు గంటల పాటు విద్యార్థుల గురించి వివరించినట్లు తెలిపారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పాఠశాల సమయమును అనుసరించి పిల్లలను పాఠశాలకు పంపించాలని తప్పనిసరిగా తమ పిల్లలను ప్రతిరోజు పాఠశాలకు పంపించాలని ఆరోగ్య విషయంలో భాగంగా తమ పిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలని ఉదయం ఐదు గంటలకు నిద్రలేపి చదువుకునేలా చేయాలని అన్నారు ఎస్ఎంసి చైర్మన్ కామల్ల వీరయ్య మాట్లాడుతూ పాఠశాలలో చదువుకునే వాతావరణం చక్కగా ఉందని విద్యార్థులు బాధ్యతగా భావించి తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహించాలని కోరారు 16వ తారీఖున పాఠశాలలోని విద్యార్థులకు పౌష్టికాహార నిమిత్తం భాగంగా చేపల భోజనం ఏర్పాటు చేసినట్లుగా విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు ప్రభుత్వము ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అన్ని వసతులు ఏర్పాటు చేస్తుందని ప్రతి తరగతి గదికి నాలుగు



ఫ్యాన్లు, నాలుగు ట్యూబ్ లైట్లు చక్కని వెలుతురు వచ్చేలా ఏర్పాటు చేశారని మెరుగైన భోజనం అందిస్తున్నామని అన్నారు గ్రామ సర్పంచ్ పోలెపొంగు సంజీవయ్య మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకుంటూ ఆరోగ్యము పరిశుభ్రత పట్ల జాగ్రత్తలు పాటించాలని తరగతి గదులను పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని చెత్తను చెత్త డబ్బాలో వేయాలని రోడ్లపై పాఠశాల ఆవరణంలో వేయకూడదని చెత్తను పారువేయటానికి డబ్బాలను అందించామని విద్యార్థులకు విద్యార్థులకు అర్థమయ్యేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పాలని సూచించారుఅనంతరం ఉపాధ్యాయులను పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు తమవంతుగా ఒక మొక్కను నాటాలని అలాగే వాటి సమరక్షణను చూడాలని కోరారు విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ మా పిల్లల పట్ల మీరు తీసుకుంటున్న శ్రద్ధ నాకు ఆనందంగా ఉందని వారు భవిష్యత్తుకు ఉపయోగపడే మార్గాలను సూచిస్తున్నారని ప్రతిరోజు ఉదయము మూడున్నర సమయంలో నిద్రలేపి సూచిస్తున్నందుకు మాకు చాలా ఆనందంగా ఉందని ఉపాధ్యాయులను అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు చాస్త్రు చరణ్, లక్ పతి, మల్లికార్జున్, నయీమ్ పాషా, భ్రమరాంబ, లావణ్య, సిఆర్పి రమేష్ పాల్గొన్నారు



# నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

## అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటను పరిశీలిస్తున్న రాందాస్ నాయక్

**(వైరా/ఖమ్మం-విజయం న్యూస్)**

అకాల వర్షం కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని, ఆ రైతులను ప్రభుత్వం తప్పకుండా ఆదుకోవాలని పీసీసీ సభ్యులు మాలోతు రాందాసు నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం వైరా నియోజకవర్గ కేంద్రం వైరా మున్సిపాలిటీ పరిధి 19 వార్డు లో అకాల వర్షాల కారణంగా మొక్కజొన్న కిందపడిపోగా, ఆ పంటలను వైరా నియోజకవర్గ టిపిసిసి సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా రాందాస్ నాయక్ మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా పంట పొలాలు చాలా తీవ్రంగా దెబ్బతిన్నాయని, రైతు అరుకలం పండించి పంట తీరా చేతికి వచ్చే సమయానికి దక్కకుండా పోయిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. రైతు గోడు పట్టించుకోని ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం ఎకరాకు 50 వేల రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలని ఈ కెసిఆర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాంపుడి రోశయ్య, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, బోళ్ళ గంగారావు, వైరా మండల బీసీ సెల్ అధ్యక్షులు చప్పిడి వెంకటేశ్వరరావు, పనితి శ్రీను, పల్లపు కొండలు, బత్తుల శ్రీను, పఠాన్ ఆయుబ్ ఖాన్, తెళ్ళూరి వీరయ్య, పాసంగులపటి రవి, చింతనిప్పు ప్రసాద్, మద్దిని అప్పారావు, నల్లబొలు కోటి రెడ్డి, వేముల కుమార్,బండారు నాగరాజు, వేల్పుల భారత్, నష్టపోయిన రైతులు బలమర్తి భాస్కర్, బలమర్తి ప్రభాకర్, మోదుగు వెంకటేశ్వర్లు, కొమ్ము కృష్ణయ్య, సయ్యద్ జమల్ సాహెబ్, షేక్ సైదా తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ జిల్లా స్థాయి టాలెంట్ విజేతలకు అభినందన సభ

## విద్యార్థులు మానసిక ధైర్యంతో చదువులో ముందుకెళ్లాలి

## ప్రముఖ వైద్యులు రెహనా బేగం

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు రాంబాబు

**(ఖమ్మంప్రతినిధి-విజయం న్యూస్)**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి ఎస్ఎఫ్ఐ జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ విజేతలకు ఘనంగా అభినందన సభ నిర్వహించామని జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ అన్నారు. ఈ అభినందన సభ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రముఖ వైద్యులు రెహానా బేగం విద్యార్థులు మానసిక ధైర్యాన్ని పెంపొందించుకొని చదువులో రాణించాలని అన్నారు. మరో ముఖ్య అతిథి ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు రాంబాబు మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని శాస్త్రీయ విద్యా విధానం ప్రభుత్వాలు విద్యార్థులకు అందించాలని ఆయన తెలియజేశారు. జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ మాట్లాడుతూ టాలెంట్ టెస్ట్ విజయవంతం చేసేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ పక్షాన ఇట్లు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యూ విజన్ పాఠశాల ప్రిన్సిపల్ అబిద్ అలీ, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు పర్వీన్, జిల్లా ఉపాధ్యక్షుడు ప్రేమ్ కుమార్, ఖమ్మం నగర



కన్వీనర్ తరుణ్, గర్ల్స్ నాయకురాలు సంగీత నాయకులు వీరేందర్, ఉపేందర్, శరత్, శ్రావ్య, సమీరా, స్నేహ, ప్రవళిక, ఊహ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


ఖాళీల వివరాలు :

ఖమ్మం: స్టాఫ్ రిఫోర్టర్, ఖమ్మం ఆర్‌సి ఇన్‌చార్జ్, ఖమ్మం నగరం,కార్పోరేషన్, క్రైమ్, ఎడ్యుకేషన్.

పాలేరు: నేలకొండపల్లి, ఖమ్మం రూరల్.

మధిర: ముదిగొండ, బోనకల్, చింతకాని, మధిర టౌన్, మధిర ఆర్‌సి ఇన్‌చార్జ్.

సత్తుపల్లి: సత్తుపల్లి ఆర్‌సి ఇన్‌చార్జ్. సత్తుపల్లి టౌన్, ఎడ్యుకేషన్ పెనుబల్లి, వేంసూర్, కల్లూర్.

వైరా: వైరా ఆర్‌సి ఇన్‌చార్జ్. వైరా టౌన్,సుజాత నగర్, కొణిజర్ల, కారేపల్లి.

విలేకర్లు కావలెను

www.epaper.vijayamdaily.com

విజయం

అక్షర సమరానికి నాంది

సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు , నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు అసక్తి గల వారు సంప్రదించగలరు.

సంప్రదించాల్సిన నెంబర్: 9346985298,9177450436

# పంట నష్టంపై వెంటనే స్పందిచాలి

- నష్టపోయిన ప్రతి రైతుకూ ప్రభుత్వం రూ.50వేల అందించాలన్నారు.
- నిర్లక్ష్యం వహిస్తే రైతుల పక్షాన కాంగ్రెస్ పోరాటానికి సిద్ధం
- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్
- చింతకాని,బోనకల్ మండలాల్లో పంటల పరిశీలన

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

అకాల వర్షంతో నష్టపోయిన రైతుల్ని ప్రభుత్వం ఆదుకోవాలని, పంట నష్ట పరిహారంపై వెంటనే స్పందించాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ డిమాండ్ చేశారు. సిఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క సూచన మేరకు శనివారం బోనకల్, చింతకాని మండలాల్లో కిసాన్ కాంగ్రెస్ నాయకులతో కలిసి వర్షంతో నష్టపోయిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అకాల వర్షంతో వేల ఎకరాల్లో సాగు చేసిన పంట నేలమట్టం అయిందని అన్నారు. నష్టపోయిన వారిలో అత్యధిక మంది కౌలు రైతులే ఉన్నారని ప్రభుత్వం వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. భారీ ఇదురు గాలులతో కూడిన వర్షం కురవడంతో మొక్కజొన్న పంట నేలకొరిగిందని అన్నారు. బోనకల్ మండలంలో సుమారు 35 వేల ఎకరాలు, చింతకాని మండలంలో 25వేల ఎకరాల మొక్కజొన్న సాగు అవుతుందని తెలిపారు. ఇంత



వరకు ఒక్క అధికార పార్టీ ప్రజాప్రతినిధి నష్టపోయిన పంటలను పరిశీలించిన దాఖలాలు లేవని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే వ్యవసాయ శాఖ అధికారులతో సంప్రదించి పంట నష్టాన్ని అంచనా వేసి నష్ట పరిహారం చెల్లించాలన్నారు. ఎక్కువ శాతం మిర్చి, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయని వాటి పెట్టుబడికి కనీసం రూ.50 వేలు ఖర్చు అయిందని ప్రభుత్వం నష్ట పోయిన రైతుల్ని ఆదుకునేందుకు రూ.50వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులు ఆడో ఇడో అప్పు తెచ్చి పెట్టుబడి పెట్టారని అకాల వర్షంతో వారికి కన్నీళ్లు మిగిలయాని అన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించకుంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్ధం అవతమని హెచ్చరించారు. నష్ట పోయిన పంటల పరిశీలనలో భాగంగా చింతకాని మండల పరిధిలో నాగుల్వంచ గ్రామంలో యేసు, పాతర్లపాడు గ్రామంలో మొక్కజొన్న పంటలను, బోనకల్ మండల పరిధిలో రావినూతల గ్రామంలో వట్టి కొండ కృష్ణయ్య రైతు 35 ఎకరాల్లో మొక్కజొన్న పంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర రావు, చింతకాని మండల కిసాన్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు, బోనకల్ మండల కిసాన్ సెల్ అధ్యక్షులు నల్లమోతు సత్యనారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, కిసాన్ సెల్ జిల్లా కన్వీనర్ చెబోలు మల్లిఖార్జున, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మారుపల్లి ప్రేమ కుమార్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బందెల నాగర్జున, జిల్లా కాంగ్రెస్ నాయకులు మడుపల్లి భాస్కర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి, గ్రామ శాఖ అధ్యక్షులు వట్టికొండ కృష్ణయ్య, ఉపాధ్యక్షుడు బంధం సైదులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బద్రునాయక్, సేవాలాల్ అధ్యక్షుడు చింటేటి సురేష్, సొసైటీ నెంబర్ జొన బోయిన గోవింద్, కందిమల్ల అచ్యుతరావు, తాళ్లూరు రవి, తాళ్లూరి అనిల్, గండు రమేష్, వెంకటేశ్వర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యాన్ని సాధించే విధంగా చదవాలి



ఖమ్మం జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ టి శ్రీనివాసరావు

(కూసుమంచి-విజయం న్యూస్)

విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని దాన్ని సాధించే దిశగా చదవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ టి శ్రీనివాసరావు అన్నారు. శనివారం కూసుమంచి ఉన్నత పాఠశాలలో జిల్లా లీగల్ సెల్ అథారిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.సదస్సులో విద్యార్థులకు వివిధ చట్టాంశాలను వివరించిన న్యాయమూర్తి బాల్యవివాహాలు వరకట్నము బాల కార్మిక వ్యవస్థ తదితర దురాచారాలు బాలల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నాయన్నారు. రోమ్ లో ఉన్నప్పుడు రోమన్ లాగా వ్యవహరించాలనే సామెతను ఉటంకించిన న్యాయమూర్తి విద్యార్థులు కేవలం చదువుపైనే తమ దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు. చదువుకునే దశలో విద్యార్థు లు సెల్ ఫోన్లు వంటి వాటిని అతిగా ఉపయోగించకూడదని దీనివల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయని అన్నారు. చిన్నప్పుడు తాను అధికారికంగా జాతీయ జెండాను ఎగురవేయాలని, ఆకు పచ్చ ఇంకు పెన్ను వాడాలనే లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన దిశగా కృషి చేసినట్టు తెలిపారు. తను నిరుపేద కుటుంబం నుంచి ఇస్తాయి కి వచ్చానని విద్యార్థులకు వివరించారు. తన తండ్రి రిక్షా పుల్లర్ గా పనిచేసేవారని విద్యార్థులకు తెలిపారు.ఒక వ్యక్తి మంచి స్థాయికి వచ్చినప్పుడు సమాజమంతా అతనిని కీర్తిస్తుందన్నారు. ఉద్యోగాలు సాధించిన తర్వాత నీతి నిజాయితీలతో సమాజానికి ఉపయోగపడేలా పనిచేయాలని సూచించారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉత్తమ లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించటం కోసం కృషి చేయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రేలా విక్రమ్ రెడ్డి, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్ పర్సన్ ఎస్.కె మై మునా తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం కోసం వచ్చిన వారికి అండగా నిలిచింది భరోసా సెంటర్

## కెక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన సీపీ

(ఖమ్మం-విజయంన్యూస్)

న్యాయం కోసం వచ్చిన బాధిత మహిళలకు అండగా నిలిచి...వారిలో మనో ధైర్యాన్ని నింపడానికి భరోసా సెంటర్ సాయపడుతోందని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ అన్నారు. భరోసా సెంటర్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా ఖమ్మంలో ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ప్రాంగణంలో గల భరోసా సెంటర్ ను ఈరోజు సందర్శించి కేక్ కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ...హింసకు గురైన మహిళ ఎక్కడికీ వెళ్లే అవసరం లేకుండా అన్ని సేవలు అందిస్తూ వారికి అవసరమైన కౌన్సిలింగ్, వైద్యం సదుపాయం, న్యాయ సహాయం, పోలీస్ సహాయంతో భరోసాను కల్పిస్తున్నారని అన్నారు. 2022 మార్చి 18న ప్రారంభమైన ఈ భరోసా సెంటర్లో ఇప్పటివరకు పలు పోలీస్ స్టేషన్ల ద్వారా లైంగిక వేధింపులు మరియు లైంగిక దాడులు గురైన బాధిత మహిళల 95 కేసులని తీసుకోవడం జరిగింది.



ఇప్పటివరకు 95 కేసులలో కౌన్సిలింగ్ ని,161 స్టేట్మెంట్ రికార్డింగ్-92, మెడికల్ సర్వీస్-39, కోర్టులో 164 స్టేట్మెంట్ రికార్డింగ్-90, బాధ్యత మహిళల హెూం విజిట్-60, అవగాహన కార్యక్రమాలు-47, ప్రభుత్వం ద్వారా బాధితులకు ఆర్థిక సహాయం అందించడం కోసం కాంపెన్సేషన్ అప్లై -59, విద్య మరియు వసతి సౌకర్యం కోసం బాధితులను బాలల సంక్షేమ సమితి-11, భరోసా నుండి బాధితులకు సహాయం అందించడం కోసం బాధిత మహిళల సహాయ నిధి ని 11 మందికి 55 వేల రూపాయలు సహాయం అందించటం జరిగిందని పోలీస్ కమిషనర్ విష్ణు యస్ వారియర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి( %ాడూ%) సుభాష్ చంద్రబోస్, టౌన్ ఏసిపి గణేష్, ట్రాఫిక్ ఏసిపి రామోజీ రమేష్, ట్రాఫిక్ సిఐ అంజలి, భరోసా ఇంచార్జ్ ఎస్సై ఉమా, సంధ్యారాణి,భరోసా కోఆర్డినేటర్ రాజకుమారి మరియు స్టాఫ్ పాల్గొన్నారు




# భారత్ గౌరవ్ రైలుకు ఘనస్వాగతం

- ఖమ్మం ప్రజల నుండి అపూర్వస్పందన
- ఖమ్మం నుండి బయలుదేరిన 26 మంది యాత్రికులు
- సంప్రదాయ స్వాగతంతో పండుగ వాతావరణం తలపించేలా యాత్రికులకు ఘనస్వాగతం

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

రైల్వే మంత్రిత్వ శాఖ, దేశంలోని ముఖ్యమైన చారిత్రక, సాంస్కృతిక మరియు ఆధ్యాత్మిక పుణ్య క్షేత్రాలను రైలు ప్రయాణం ద్వారా భారతదేశం యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వాన్నిచాటిచెప్పేందుకు 'భారత్ గౌరవ్ రైళ్లను ప్రవేశపెట్టింది. ఇందుకు సంబంధించి, ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ (ఐఆర్ సిటిసి) శనివారం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి "పుణ్య క్షేత్ర యాత్ర పూరి - కాశీ - అయోధ్య"ను ప్రారంభించింది. రెండు తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్ నుండి ప్రారంభమైన మొదటి భారత్ గౌరవ్ రైలు ఈ పర్యాటక రైలు ప్రయాణీకులను భారతదేశంలోని తూర్పు %ఽ% ఉత్తర భాగంలోని అత్యంత పురాతనమైన, ముఖ్యమైన పుణ్యక్షేత్రలకు తీసుకువెళుతుంది . ఈ పర్యటనలో పూర్తి, కోణార్క్, గయ, వారణాసి, అయోధ్య మరియు ప్రయాగరాజ్ లోని ముఖ్యమైన మరియు చారిత్రక ప్రదేశాలను 8 రాత్రులు/9 పగలు వ్యవధిలో సందర్శించడం జరుగుతుంది. ఈ రైలును ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ (ఐఆర్ సిటిసి) నిర్వహిస్తోంది. రైలు ప్రయాణీకుల డిమాండ్లను అనుగుణంగా ఈ రైలు ఎసి నాన్ - ఎసిక్లాస్ సౌకర్యాన్ని కల్పించడం జరిగింది. ఈ పర్యాటక రైలులో ప్రయాణించే యాత్రికులకోసం పర్యటన ఆద్యంతం అన్ని రకాలైన సేవలను ఐఆర్ సిటిసి అందిస్తోంది. ఇందులో అన్ని ప్రయాణ సౌకర్యాలు (రైలు,రోడ్డు రవాణాతో సహా , వసతి సౌకర్యం, క్యాటరింగ్ ఏర్పాట్లు (ఉదయం టీ, అల్పాహారం, మధ్న భోజనం, రాత్రి భోజనం %--% ప్రయాణంలో, ప్రయాణములో లేని వేళలో), వృత్తిపరంగా నైపుణం గల మరియు స్నేహపూర్వక మైన సేవలు, టూర్ ఎస్కార్ట్ రైలులో యాత్రికుల భద్రత కోసం (అన్ని కోచ్లలో అమర్చిన సిసి టి వి కెమెరాలతో సహా) అన్ని కోచ్ లో పబ్లిక్ అనౌన్స్మెంట్ సౌకర్యం , ప్రయాణ భీమా, ప్రయాణం అంతటా యాత్రికుల కావాల్సిన సహాయం అందించేందుకు ఐఆర్ సిటిసి చెందిన పర్యాటక మేనేజర్లు అందుబాటులో ఉంటారు. ఈ మొదటి పర్యటన రైలు లో ప్రయాణించేందుకు గాను రెండు తెలుగు రాష్ట్రాల నుండి 700 మంది ప్రయాణికులు పూర్తిగా బుక్ చేసుకున్నారు. నిర్దేశించిన రైల్వే స్టేషన్ లలో యాత్రికులు ప్రయాణించేందుకు వీలు కల్పించారు. ఐ ఆర్ సిటిసి ఇదే ప్రయాణం ప్రణాళిక ప్రకారం, ఆయా స్టేషన్లలో ప్రయాణికులు ఎక్కేందుకు/దిగే స్టేషన్ ల సదుపాయం (ఖమ్మంతో సహా మరో యాత్ర ను వచ్చే నెల 18 ఏప్రిల్ 2023న నిర్వహిస్తుంది.

# బిచ్చగాళ్లకు అన్నదానం, పండ్లు పంపిణీ చేసిన కాటికాపరులు

(ఖమ్మం-విజయం న్యూస్)

ఖమ్మం నగరంలోని రావిచెట్టు బజార్ లో ఉన్న వేంకటేశ్వరస్వామి ఆలయం ఎదురుగా భిక్షాటన చేసే బిచ్చగాళ్లకు కాటికాపరి జాంబవంతుడు సొసైటీ (రిజిస్ట్రేషన్ నెంబర్,215 ఆఫ్ 2019) హిందు స్మశాన వాటిక ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి బాలు ఆధ్వర్యంలో శనివారం అన్నదానం,పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవ కార్యక్రమంలో భాగంగా మేము సంపాదించే కొద్దిపాటి సంపాదనలో ఇలాంటి కార్యక్రమాలు చేయడం సంతోషంగా ఉందన్నారు.నిత్యం శవాలకు అంత్యక్రియలు నిర్వహించే మేము,అద్దె ఇండ్లలో ఉండి జీవిస్తున్నాం.కొందరు సొంత ఇంటి యజమానులు శవాలు కాల్చే మాకు ఇండ్లు అద్దెకు ఇచ్చేందుకు ఇష్టపడటం లేదు.జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్,జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ మరియు ఖమ్మం కార్పొరేషన్ మేయర్ పూనుకొల్లు నీరజ,కమిషనర్ ఆదర్శ్ సురభి లు స్పందించి మాకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయించాలని వేడుకుంటున్నాం.అదేవిధంగా వైకుంఠ దామలలో శవాలు కాల్చే మామ్ములను అవుట్ సోర్సింగ్ ఉద్యోగులుగా కార్పొరేషన్ లో చేర్చి,నెలవారీ వేతనం చెల్లిస్తే మా కుటుంబాలు బాగుపడతాయని ఆవేదన వ్యక్తంచేశారు. అన్నదాన కార్యక్రమంలో పంది వేణు,కొలికపొంగు సైదులు,కాశయ్య,పడిశాల వీరస్వామి, గట్టికొండ చుక్కయ్య, ఏపూరి తరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## లక్ష్మీ నరసింహస్వామి ని దర్శించుకున్న తెలంగాణ ఇన్కమ్ టాక్స్ అధికారి జీవన్ లాల్

**ఏన్కూరు, మార్చి 18 (విజయం న్యూస్)**

ఏన్కూరు మండల పరిధిలోని గార్లఓడ్డు గ్రామంలో గల శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ని వైరా శాసన సభ్యులు లావుడ్యా రాములు నాయక్ తనయుడు, తెలంగాణ రాష్ట్ర ఇన్ కం టాక్స్ కమీషనర్ లావుడ్యా జీవన్ లాల్ శనివారం ప్రత్యేకంగా దర్శించు కున్నారు. ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బాణోత్ సురేష్ నాయక్, సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ చైర్మన్ భుక్యా లాలు నాయక్, స్థానికి సర్పంచ్ భుక్యా కాంతి బాలాజి, ఏన్కూరు పట్టణ అధ్యక్షులు ఇవూరి సైదులు, మండల నాయకులు పాల్గొన్నారు.




## పంచాయితీ కార్యదర్శులదే కీలక పాత్ర

**ఏన్కూరు, మార్చి 18 (విజయం న్యూస్)**

గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులదే కీలక పాత్ర అని జిల్లా స్వచ్ఛభారత్ మిషన్ కోఆర్డినేటర్ యన్ అనూప్, డిఆర్డిఓ పిడి శిరీష అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ) ఫేస్-2 లో రెండవ రోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లోని పరిసర పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టమన్నారు. 100% మరుగుదొడ్ల నిర్మాణంతో పాటు నీటిని వృధా చెయ్యకుండా వ్యర్ధనీటిని చెట్లకు ఉపయోగపడే విధంగా ప్రణాళికలు తయారు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడి వెంకటపతి రాజు, ఎంపీపీ వరలక్ష్మి ,ఎండిఓ అశోక్, కోర్స్ డైరెక్టర్ గాలయ్య తదితరులు పాల్గొన్నారు




## ఒలంపియాడ్ టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థిని ప్రతిభ

**సత్తుపల్లి మార్చి 18 (విజయం న్యూస్) :**

ఇటీవల రాష్ట్ర స్థాయిలో జరిగిన ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ టాలెంట్ టెస్ట్‌లో స్థానిక విశ్వశాంతి విద్యాలయా నికి చెందిన 8వ తరగతి విద్యార్థిని ఎండి .హర్షియా ఖమ్మం జిల్లా టాపర్గా నిలిచారు. శనివారం ఖమ్మం ఎస్బిఐటి ఇంజనీరింగ్ కళా శాలలో జరిగిన కార్యక్రమంలో జిల్లా, రాష్ట్ర స్థాయి విద్యార్థులకు అవార్డులు అందజేశారు. ఖమ్మం జిల్లా టాపర్ గా నిలిచిన హర్షి యాకు ఈ సందర్భంగా ఈ అవార్డును అందజేశారు. ఖమ్మం జిల్లా ప్రధాన న్యాయమూర్తి టి. శ్రీనివాస రావు, ఖమ్మం రైల్వే సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు, ఎస్బిఐటి చైర్మన్ కృష్ణ, ఒలంపియాడ్ టాలెంట్ టెస్ట్ నిర్వాహకులు రామకృష్ణ చేతుల మీదుగా హర్షియా ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా హర్షియాను విశ్వశాంతి విద్యాలయం యాజమాన్యం పసుపులేటి నాగేశ్వరరావు, నరుకుల్ల సత్యనారాయణ, ఉపాధ్యాయులు అభినందించారు.

# సుడిగాలి పర్యటన చేసిన 'మట్ట దయానంద్

**సత్తుపల్లి, మార్చ్ 18 (విజయం న్యూస్) :**

సత్తుపల్లి మండలం కాకర్లపల్లి గ్రామానికి చెందిన పొదిలి రాధాకృష్ణ ఇటీవల అనారోగ్యం పాలవగా వారిని ఖమ్మం జిల్లా నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ కలుసుకొని వారి ఆరోగ్య పరిస్థితి ఆడిగితెలుసుకున్నారు. గ్రామ సీనియర్ నాయకులు కిలారు కేశవరావు ని మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. గ్రామానికి చెందిన తోర్లపాటి శ్రవణ్ కార్తిక్ కి ఇటీవల ముక్కుకు ఆఫరేషన్ జరగగా వారి ఆరోగ్య పరిస్థితి ఆడిగితెలుసుకున్నారు. గ్రామ మాజీ వార్డు సభ్యుడు పల్లెపు గోపయ్య ఇటీవల మృతి చెందగా వారి చిత్రపటానికి పూలువేసి నివాలి అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వేంసూర్ గ్రామానికి చెందిన కిన్నెర సురేష్ కవిత కుమారుల పంచల వేడుక కార్యక్రమంలో సచిన్, యువరాజు లను ఆశీర్వదించారు. గ్రామానికి చెందిన కిన్నెర రమేష్ కి



ఇటీవల ఆఫరేషన్ జరగగా వారి ఆరోగ్య పరిస్థితి ఆడిగితెలుసుకున్నారు. వేంసూర్ మండలం కుంచపర్తి గ్రామానికి చెందిన కోటమర్తి కృష్ణ సుచరిత కుమారుల పంచల వేడుక కార్యక్రమంలో గణేష్, మహేష్ లను ఆశీర్వదించారు. కుంచపర్తి గ్రామానికి చెందిన కిన్నెర నాగేశ్వరరావు ఆరోగ్య పరిస్థితి ఆడిగితెలుసుకున్నారు. తల్లాడ ఆర్ బి గార్డెన్స్ అధినేత మునుకూరి అప్పిరెడ్డి లీలావతి కుమార్తె వివాహా కార్యక్రమంలో లక్ష్మీ ప్రసన్న, బాలకిషోర్ రెడ్డి లను ఆశీర్వదరించారు. పెనుబల్లి మండలం తాళ్ళపెంట గ్రామానికి చెందిన కన్నెపొగు లక్ష్మణరావు సునీత కుమార్తె వివాహా కార్యక్రమంలో కీర్తి వెంకటేశ్వరరావు లను ఆశీర్వదరించారు. ఈ కార్యక్రమంలో జిజ్జరపు వెంకటేశ్వరరావు, జిజ్జరపు నవీన్, దొడ్డా శ్రీనివాసరావు, ఇమ్మనేని ప్రసాదరావు, భరతమ్మ, చిరంజీవి, జిజ్జరపు రమేష్, యేసు మణి, యశోద, మల్లాది వెంకటేశ్వరరావు, ఎం.డి ఫక్రుద్దీన్, మాజీ ఎంపీపీ చల్లారి వెంకటేశ్వరరావు, బేతిని శ్రీనివాసరావు, కిలారు వెంకటేశ్వరరావు, కంచర్ల రమేష్, పువాళ్ళ ఉమా, కొప్పుల చిన్న స్వామి, పొదిలి మరేశ్వర రావు, పొదిలి వీరరాజు, నరేష్,శ్రీను, నాగరాజు,%ం౧% రఫీ,రాగం సత్యనారాయణ, జమాలయ్య, బత్తుల భరత్, కొండపల్లి మహేష్, అర్వపల్లి సందీప్ గౌడ్, విరివాడ అజయ్, కొత్తపల్లి శివ తదితరులు పాల్గొన్నారు.

## లబ్దిదారులకు ప్రభుత్వ పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సండ్ర



**తల్లాడ మార్చి18 (విజయం న్యూస్):**

తల్లాడ పట్టణంలోని రైతు వేదికలో జరిగిన సమావేశంలో ఎమ్మార్వో గంట శ్రీలత అధ్యక్షతన జరిగిన ప్రభుత్వ పట్టాల పంపిణీ,కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొని కళ్యాణ లక్ష్మి, జీవో 58.59 ప్రకారం లబ్ధిదారులకు ప్రభుత్వ పట్టాలు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ..అనేక సంవత్సరాలుగా సమస్యలలో ఉండి సరైన ధ్రువపత్రాలు లేని వారు హక్కులు లేని వారి ఇబ్బందులను తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకొని పట్టాలను పంపిణీ చేస్తుందని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు.తల్లాడలో జీవో 58, 59 ఇండ్ల పట్టాలను లబ్ధిదారులకు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## సనాతన ఆచారాలకు భిన్నంగా జరిగిన వివాహం అభినందనీయం

### - డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు

**ఖమ్మం మార్చి18 (విజయం న్యూస్)**




మహాజన సోషలిస్ట్ పార్టీ(ఎంఎస్పి) ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు - నాగమణి దంపతుల కుమారుడు కరుణాకర్- మాళవిక ల వివాహం ఖమ్మం హరిత గార్డెన్స్ ఫంక్షన్ హాల్, శనివారం జరిగింది. ఈ వేడుకలకు ముఖ్య అథితిగా డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ, డాక్టర్ బాబురావు- డాక్టర్ జయ ల సమక్షంలో ఆచారాలకు భిన్నంగా మహా జన సంస్కృతిలో అంగరంగ వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కామేపల్లి మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్,మాదిగ, ఎల్ హెచ్ పి ఎస్ అధ్యక్షులు భూక్య నాగేంద్రబాబు నాయక్, వివిధ ప్రజా సంఘాల నాయకులు,బంధువులు, శ్రేయోభిలాషులుతదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ శ్రీ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ఠ

**కామేపల్లి మార్చి 18 (విజయం న్యూస్)**

మండలంలోని సాతాని గూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ వీరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట , ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది .గత మూడు రోజులుగా పూజారి చిట్టోజు శివరామకృష్ణ చారి ఆధ్వర్యంలో వేదమంత్రాలు మధ్య ప్రత్యేక హోమాలు నిర్వహించారు. యాగశాలలో ప్రత్యేక హోమాలు పూజలు చేసి ఆలయంలో విగ్రహాలను ప్రతిష్టించి ప్రాణ ప్రతిష్ట చేశారు .గ్రామంలో గ్రామస్తులతో పాటు బంధుమిత్రులు రాకతో పండుగ వాతావరణం నెలకొన్నది. ప్రతిష్ట కార్యక్రమానికి వచ్చిన భక్తులందరికీ అన్నదానం గ్రామానికి చెందిన దుద్దుకూరు కృష్ణయ్య ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బాదావత్ నాగమణి ,ఎంపిటిసి కీసర మంజుల ,ఉపసర్పంచ్ యలమద్ది అలివేలు, గోవింద చారి, అనుమల వెంకటేశ్వర్లు ,జువాది వెంకన్న ,దుద్దుకూరు రమేష్, రాంబాబు ,సండ్ర శివకుమార్ ,మల్లారెడ్డి ,జొన్నలగడ్డ వెంకటాచారి ,తమ్మినేని రంగయ్య తదితరులు పాల్గొన్నారు



## నూతన వధూవరులకు ఎమ్మెల్యే సండ్ర ఆశీర్వాదం

**తల్లాడ మార్చి18 (విజయం న్యూస్)**

తల్లాడ మండలం తల్లాడ గ్రామానికి చెందిన మునుకూరి అప్పిరెడ్డి,లీలావతి దంపతుల కుమార్తె లక్ష్మి ప్రసన్న బాల కిషోర్ రెడ్డి ల వివాహ వేడుక, తల్లాడ ఆర్.బి. గార్డెన్ కళ్యాణ మండపంలో జరుగగా ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డ శ్రీనివాస రావు, జడ్పీటీసీ దిరిసాల ప్రమీల, రైతు బంధు మండల అధ్యక్షులు దుగ్గి దేవర వెంకటలాల్,జోనల్ చైర్మన్ కేతినేని చలపతి రావు, దగ్గుల శ్రీనివాస రెడ్డి,శీలం కోట రెడ్డి, సర్పంచ్ జొన్నలగడ్డ కిరణ్ బాబు, సోషల్ మీడియా మండల అధ్యక్షులు దూపాటి నరేష్ రాజు, యస్.సి. సెల్ మండల ప్రధాన కార్యదర్శి ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ ఉద్యోగులు.. ఎన్ఎస్పీ వాళ్లకు పనులు

## ఎలాంటి భద్రత చర్యలు లేకుండానే పనులు
## డిప్యూటేషన్ పై ఎన్ ఎస్పీలోకి వీఆర్ఏలు బదిలీ



(కూసుమంచి-విజయం న్యూస్)

పాలేరు జలాశయం సమీపంలో పనిచేసే ఉద్యోగులకు కచ్చితంగా ఈత వచ్చి ఉండాలి.. లేదంటే భద్రత చర్యలు తీసుకోవాలి..ముఖ్యంగా పాలేరు జలాశయం అలుగులో పనిచేసేవారికి నిబంధనలు తప్పనిసరి. ప్రధానంగా ఎన్ఎస్పీ అధికారులు, ఉద్యోగులు పనిచేస్తారు.. కానీ శుక్రవారం అందుకు భిన్నంగా కనిపించింది.. రెవెన్యూ ఉద్యోగులు రెవెన్యూశాఖలో పనిచేయాల్సి ఉండగా, ఎన్ఎస్పీ శాఖ కు సంబంధించిన పనులు చేశారు. పాలేరు జలాశయంలోని అలుగులో ఆవుట్ ఫాల్ రెగ్యూలెటర్లు పడిపోకుండా గేట్లకు కర్రలు పెట్టే పనిలో నిమగ్నమైయ్యారు. ఒక వైపు నాగార్జున సాగర్ నుంచి నీరు పాలేరు జలాశయం వస్తుండగా, పాలేరు జలాశయం నిండిపోయే అవకాశం ఉంది. మరో వైపు వడగళ్ల వాన వస్తుండగా గేట్లు ఆటోమెటిక్ గా ఒపెన్ అయ్యిపోతాయనే ఆలోచనతో గేట్లను కర్రలతో ఏర్పాటు చేశారు.. అయితే వీరందర్ని జిల్లా కలెక్టర్ డిప్యూటేషన్ పై ఇరిగేషన్ శాఖలోకి బదిలీ చేసినట్లు రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. కూసుమంచి మండలంలోని పెరికసింగారం, జక్కేపల్లి, మల్లేపల్లి, గట్టుసింగారం, లోక్యతండా, కోక్యతండా, ధర్మతండా, చేగొమ్మ, మల్లాయిగూడెం గ్రామాలకు చెందిన వీఆర్ఏలను ఇరిగేషన్, ఎన్ఎస్ పీ శాఖలోకి డిప్యూటేషన్ పై పంపించినట్లు తెలిపారు. ఆ వీఆర్ఏలందర్ని పాలేరు జలాశయం వద్ద పనులు చేస్తున్నారు. అయితే కచ్చితంగా భద్రత చర్యలతో వారు పనిచేయాల్సి ఉంటుంది. ముఖ్యంగా ఎన్ఎస్పీ శాఖలోకి మహిళ ఉద్యోగులను పంపించడంతో ఆ మహిళ ఉద్యోగినులు ఇబ్బందులు పడుతున్నట్లుగా తెలుస్తోంది.



## ఎంపీడీవో సిలార్ సాహెబ్ ఉపాధ్యాయుడైన వేళ

**కామేపల్లి మార్చి18( విజయం న్యూస్)**

గరిడేపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులలో ప్రతిభను తెలుసుకునేందుకు శనివారం విద్యార్థులకు పాఠాలు బోధించారు.ఈ సందర్భంగా పాఠశాలలకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు విద్యారంగంలో విద్యలో ప్రతిభను కనబరిచి ఎండి సిలార్ సాహెబ్ ముందుండాలని సాహెబ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠాలు బోధించి, వారి వద్ద నుండి ప్రశ్నలు, జవాబులు రాబట్టారు. అదేవిధంగా ఉపాధ్యాయులు పనితీరును ప్రశంసించారు. మన ఊరు మనబడి పనులను పరిశీలించారు. అదేవిధంగా ప్రకృతి వనం, నర్సరీ మొదలగు వాటిని పరిశీలించి తగు సూచనలు చేశారు. పాఠశాలలోని విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుడిపూడి శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ ధారావత్ రాంజీ, ఉపాధ్యాయులు దేవా సింగ్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## పచ్చదనంపై ప్రధాన దృష్టి

**ఏన్కూరు మార్చి 18 (విజయం న్యూస్)**

పచ్చదనంపై ప్రధాన దృష్టి సారించాలని అడిషనల్ డీఆర్డిఓ శిరీష కోరారు. శనివారం ఆమె మండలంలోని ప్రధాన రోడ్డు వెంట ఏవెన్యూ ప్లాంటేషన్ను పరిశీలించారు. జన్నారం నుంచి ఏన్కూర్ మీదుగా హిమాంనగర్ వరకు ప్రధాన రోడ్డు వెంట ప్లాంటేషన్ను పరిశీలించి పలు సూచనలు చేశారు. మొక్కలు లేని చోట మళ్లీ మొక్కలు నాటాలని వాటి సంరక్షణకు ట్రీ గార్డులను, నీటి వసతులను ఏర్పాటు చేయాలని ఆమె కోరారు. అడిషనల్ డిఆర్డిఓ వెంట ఎండిఓ అశోక్, ఉపాధి హామీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మణుగూరులో నూతన బిఎస్పి కార్యాలయాన్ని ప్రారంభించిన బిఎస్పి శ్రేణులు

**మణుగూరు మార్చి 18( విజయం న్యూస్)**

పినపాక నియోజకవర్గం బహుజన సమాజ్ పార్టీ నూతన కార్యాలయాన్ని శనివారం ఉదయం 10 గంటలకు మణుగూరు మండల కేంద్రంలో ప్రభుత్వ పశువుల ఆసుపత్రి పక్కన ప్రారంభించినట్లు పినపాక నియోజకవర్గం ఇంచార్జి అలం కోటి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు భద్రాద్రి జిల్లా నాయకులు ఐదు నియోజకవర్గాల నాయకులు, ఏడు మండలాలు బూర్గంపహాడ్, అశ్వాపురం, మణుగూరు, పినపాక, కరకగూడెం, గుండాల, ఆళ్లపల్లి మండలాల నాయకులు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొనట్లు తెలిపారు.బియస్పి నూతన కార్యాలయం నుండి భారీ ర్యాలీ గా బయలేల్లి బాబా సాహెబ్ అంబేద్కర్ కాంశ్య విగ్రహానికి పూలమాల వేసి తిరిగి నూతన కార్యాలయం వరకు ర్యాలీ గా వచ్చి బియస్పి జండాను పినపాక నియోజకవర్గం ఇంచార్జి అలం కోటి ఎగరావేయగా,నూతన కార్యాలయాన్ని పినపాక నియోజకవర్గం అధ్యక్షులు ఇర్పా రవి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు అన్నారు. పినపాక నియోజకవర్గం అధ్యక్షులు ఇర్పా రవి మాట్లాడుతూ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు పినపాక నియోజకవర్గం లో పార్టీ నీ బలోపేతం చేయుటకు, సబ్బండ ప్రజల సమస్యల ను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్ళుటకు బియస్పి కార్యాలయం ఎల్లవేళలా ప్రజలందరికి అందుబాటులో ఉంటుందని తెలిపారు. బియస్పి నూతన కార్యాలయం ప్రాంభోత్సవానికి దగ్గరుండి సహకరించినటువంటి ముఖ్యంగా జిల్లా ఇ సి మెంబెర్ పాక వెంకటేశ్వర్లు, మణుగూరు మండల అధ్యక్షులు పీక మల్లేష్, అశ్వాపురం యూత్ ప్రెసిడెంట్ ఇసంపల్లి శివ, బియస్పి నాయకులు బూర్గుల కరుణాకర్ ముఖ్య కార్యకర్త శోభన్,జిల్లా ఇ సి మెంబెర్



బొమ్మెర రాంబాబు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పినపాక మండల అధ్యక్షులు అనినియా, పినపాక నియోజకవర్గం ఉపాధ్యక్షులు యనగంటి సంపత్ కుమార్, పూనెం నరేష్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి లు,గుండాల మండల అధ్యక్షులు ఈసం వీరస్వామి,మడకం సైదులు జబ్బ కృష్ణ, బిట్ సెల్ అధ్యక్షులు ఇర్పా పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీపీ దొడ్డ

**తల్లాడ మార్చి18 (విజయం న్యూస్)**

తల్లాడ మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన మోటమర్రి కృష్ణ- విమల దంపతుల కనిష్ట కుమారుడు మహేష్ వివాహం శ్రీహారికతో శనివారం వారి స్వగృహం నందు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి దీవించారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.


## పలు అభివృద్ధి పనులకు తీర్మానం

**తల్లాడ మార్చి18 (విజయం న్యూస్):**

ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు అధ్యక్షతన మండల స్థాయి అన్ని విభాగాల అధికారులు చేత మండల పరిషత్ కార్యాలయంలో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంకు అన్ని విభాగాల మండల స్థాయి అధికారులు, సర్పంచులు,ఎంపీటీసీ లు ప్రజాప్రతినిధులు హాజరైనారు .తొలుత



విభాగాల వారీగా సమీక్ష నిర్వహించారు.అనంతరం ప్రదానంగా అభివృద్ధికి సంబంధించిన పనులకు సభ ఏకగ్రీవంగా తీర్మానించారు. మండల కేంద్రంలో ఇండోర్ స్టేడియం నిర్మాణం,సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయుటకు తీర్మానం చేశారు. అనంతరం తల్లాడ ఎంపీటీసీ చల్లా తిరుమల దేవి, టిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు చల్లా నాగులు పెండ్లి రోజు సందర్భంగా మండల పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ కట్ చేసి దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దిరిశాల ప్రమీల, మండల రైతు సమస్వయ సమితి అధ్యక్షులు దుగ్గిదేవర వెంకట్ లాల్, ఎంపీడీవో బి.రవీంద్రా రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మట్టా దయానంద్

**తల్లాడ మార్చి 18 (విజయం న్యూస్)**

తల్లాడ మండల పరిధిలోని ఆర్.బి గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు శుక్రవారం నిర్వహించిన పెండ్లి కార్యక్రమానికి ఖమ్మం జిల్లా నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ హాజరయ్యారు.మునుకూరి అప్పిరెడ్డి-లీలావతి కుమార్తె వివాహ కార్యక్రమంలో వధువు-లక్ష్మీ ప్రసన్న వరుడు-బాల కిషోర్ రెడ్డి ను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దుండేటి వీరారెడ్డి, గుడుగునూరి లక్ష్మారెడ్డి, పొట్టేటి బ్రహ్మ రెడ్డి, వీర నర్సింహారెడ్డి,దొడ్డా శ్రీనివాసరావు, ఇమ్మనేని ప్రసాదరావు, గుడుగునూరి శ్రీనివాసరెడ్డి, పొట్టేటి సుబ్బారెడ్డి, పొట్టేటి నాగశేషురెడ్డి, ఎం.డి ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.